కౌముదీ పిక్చర్స్

రామయ్య తండ్రి

ఈస్ట్‌మన్ కలర్



నిర్మాత: యం. యస్. రెడ్డి

దర్శకత్వం: బి. వి. ప్రసాద్

-: తారాగణం :-

సత్యనారాయణ ... జయంతి

రంగనాథ్ ... ప్రభ

రాజబాబు .... మీనాకుమారి

ముక్కామల .... పుష్పకుమారి

రావి కొండలరావు .... పండరీబాయి

మాస్టర్ రాము-మాస్టర్ రమేష్ - లక్ష్మీకాంత్ - దేవానంద్
కోళ్ళసత్యం - విజయరావు - చంద్రరాజు - వెంకట్రావు
వెంకటేశ్వరరావు - ముంగర - మోహనరావు........
అపర్ణ - సువర్ణ - శ్రీవాణి - వీణావతి - విజయశ్రీ
విజయభాను - జూనియర్ భానుమతి - సంపూర్ణమ్మ
బెజవాడ చంద్రకళ మొ॥వారు.

నిర్మాత : దర్శకత్వం

యం. యస్. రెడ్డి **బి. వి. ప్రసాద్**

పంపిణీదారులు

ఆంధ్ర, సీడెడ్ : విజయా పిక్చర్స్

నైజాం : శ్రీ నేషనల్ ఆర్టు పిక్చర్స్

మైసూర్ : సుధాచిత్ర

లక్ష్మి : అవునవును! అందుకేగా విధిచేసిన నేరాన్ని మా రామయ్యబావపై మోపి ఇంటినుండి బయటకు గెంటింది? అయిన వాళ్ళందర్నీ వదులుకొని అన్నీ మీరేనని నమ్ముకున్నందుకు తగిన శాస్తే చేశారు. అయినా.... ఒకర్ని నిందించి యేం ప్రయోజనం? తప్పంతా బావదే! కాకపోతే.... ఆశలన్నీ తనమీద ఉంచుకొన్న నామాటే పట్టించుకోకుండా తన జీవితం మీ కుటుంబానికి అంకితమై పోయిందంటాడా? బావ కిష్టమని గుత్తి వంకాయ కూరజేసి.... పెట్టేందుకు బావ లేక, తినేందుకు మనసురాక ఎన్నిసార్లలా వుండిపోయానో నాకు తెలుసు. ఏమైతేనేం.... నేను వెతుక్కుంటున్న బావ నన్ను వెతుక్కుంటూ వచ్చాడు. మేమిప్పుడు బావా మరదళ్ళం కాదు భార్యా భర్తలం.

రామయ్య : భార్యా భర్తలమైనంత మాత్రాన ఒరిగిందేముంది? నా గుండెల్లో గూడు కట్టుకున్న అశాంతి లక్ష్మి సుఖశాంతుల్ని కూడా దూరం చేసింది. మా దాంపత్యం మూన్నాళ్ళ ముచ్చటైంది. సంవత్సరం తిరక్కముందే నాకొక బుల్లి బాబును కానుకగా యిచ్చి లక్ష్మి దేవతల్లో కలిసిపోయింది. లక్ష్మితోబాటు నేనుకూడా పోవాలనుకున్నాను. కాని, బాబు నాకాళ్ళకు బంధం వేశాడు. చేసేది లేక బాబునెత్తుకొని శూన్యంలోకి నడక సాగించాను. కొంత దూరం పోయాక చేసినతప్పు దిద్దుకొనేందుకు కన్న బిడ్డనే పణంగా ఒడ్డాను. అది_మరింత అనర్ధానికి దారి తీసింది. ఆ దారివెంట పయనించలేక, ఓపిగా మిగిలిపోలేక నేనుపడిన పాట్లు తలుచుకుంటే కళ్ళు చెమ్మగిల్లుతాయి!....

రంగయ్య : మిగతా వివరాలు నే చెప్తాను. అమ్మో! చెప్తే సస్పెన్సు పోదూ? చిత్రం చూసి మీరే తెలుసుకోండి!

★ పాటలు ★



పాట 1

రచన: మల్లెమాల. పాడినవారు: బాలసుబ్రహ్మణ్యం, సుశీల

గిరిబాబు ; గున్న మామిడి గుబురులోన
కులుకుతున్న కోయిలమ్మ
కమ్మగా ఒక పాట పాడేవా ?
కైపుతో సయ్యాటలాడేవా ?

కమల : మొలక మీసం దువ్వుకుంటూ
మురిసిపోయే చిన్నవాడా
కమ్మగా నే పాట పాడేను – మరి
గుమ్మగా నువు తాళమేసేవా !

గిరిబాబు : పురివిప్పిన కోరిక నీవై
పడగెత్తిన పరువం నేనై
సెలయేటికి చిందులు నేర్పేమా
మంచులో చలిమంటలు రేపేమా !

కమల : పాలకడలి పొంగును నేనై
పడిలేచే కెరటం నీవై
గగనానికి గంధం రాసేమా
సృష్టికే అందాలు పూసేమా !

పాట 2

రచన: మల్లెమాల పాడినవారు: జానకి

లక్ష్మి : ఏమండోయ్ బావగారూ ఎప్పుడొచ్చారు
బస్తీ నుండి మరదలు పిల్లకు ఏమితెచ్చారు
ఏమీ తేలేదా ? మనసే రాలేదా.... ॥ఏమండోయ్॥

చిలకకొరకని జామపండు తీసుకోబావా
గోరంటని గోరింట పువ్వు కోసుకోబావా
చూడు బావా పాడుగాలి నా పైట లాగుతుంది
నీ కోసం నే దాచిన తాయం తనకిమ్మంటుంది
ఎట్టా గిచ్చేది? నీకని దాచింది ...
॥ఏమండోయ్॥



ముదిరిపోతే బెండకాయను ముట్టు కోరెవరు
వయసు మళ్ళితె బ్రహ్మచారిని కట్టుకోరెవరు
కందిచేను నిన్నూ నన్నూ విందుకు రమ్మంది
సందె వాలితె చోటు దొరకదని ముందే చెప్పింది
అర్థంకాలేదా? అయ్యో నారాతా.... ॥ఏమండోయ్॥

పాట 3

రచన : పాడినవారు :
మల్లెమాల యస్. పి. బాలసుబ్రహ్మణ్యం, సుశీల

రామయ్య : మల్లి విరిసింది.... పరిమళపు జల్లు కురిసింది
ఎన్నోయేళ్ళకు మా యింట.... పండినది
ఈ నోముల పంట ॥మల్లి॥

ముద్దూ ముచ్చట మూట గట్టుకొని వచ్చాడు
ఆ మురిపాలన్నీ అందరికీ పంచిస్తాడు
కోదండ రాముని కొండంత దయవలన
కొత్త పెత్తందారు నేడు వెలిశాడు ॥మల్లి॥

కమల : ఏడాదికే నాలుగేళ్లురావాలి — మా బాబు
ఎప్పటికి ముద్దుగా వుండి పోవాలి
తనువిచ్చి ప్రేమతో కని పెంచుకున్న
తలి దండ్రులకు తానె తల్లి కావాలి
తండ్రి కావాలి— ॥మల్లి॥



పాట 4

రచన : మల్లెమాల

పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం

నేపధ్యగీతం

విధి నవ్వింది.... పగ బూనింది
విషపు గోళ్ళతో మీటింది.... వీణ మూగవోయింది !
వీణ మూగవోయింది ॥విధి॥

ఎన్నో ఆశల ప్రతిరూపం.... ఆ ఇంటికి ఒకడే మణిదీపం
అయ్యో పాపం ఆ తలి దండ్రులు.... ఆనందంలో వున్నారే
ఏడీ బాబని తల్లి అడిగితే ఏమని బదులు చెబుతావు
ఎంత యేడ్చినా లేనిగొంతుతో ఎలా చెబుతావు ॥విధి॥

ఏడాదైనా నిండని బిడ్డను యేటిపాలు చేశావే
చేజేతుల నువు చేసిన ఘోరం.... ఊరక పోయేనా
ఆ తల్లి గుండెలో రగిలే జ్వాలను
కన్నీళ్లార్పేనా ? నీ కన్నీళ్లార్పేనా ?? ॥విధి॥

పద్యం 1

రచన మల్లెమాల పాడినవారు : జానకి

కృష్ణుడు : ఇతడు వానిచేత హతుడాయెననుమాట
అతడు చంపెనితని యనెడుమాట
సత్య దూరము ఏనె సర్వ భూతములకు
కర్తనౌదు మరియు భర్తనౌదు !



పద్యం 2

రచన : మల్లెమాల

పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం

అర్జునుడు : తొలగె నా ధర్మ సందేహములఘు చరిత
భార మంతయు నీ మీద బారవైచి
సాగిపోయెద ముందుకు సాగనిమ్ము
రధము చూపెద నా పరాక్రమము దేవ !



పాట 5

రచన : మల్లెమాల

పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం

రంగయ్య : టిక్కుటక్కుల చక్కెరబొమ్మా ఎన్నివగలూ నేర్చావమ్మా
వన్నె చిన్నెల చిలకమ్మా ఒక్కసారి నవ్వమ్మా !
ఆడేపాడే బంగరు బొమ్మకు ఈడూ జోడూ కుదిరింది
మీనం మేషం లెక్కిస్తుంటె సమయం జారిపోతుంది
హొరిలొ హొరియంటూ అందాలు జుర్రుకుంటూ
రాత్రంతా శివరాత్రి చేద్దామే— ॥టిక్కు॥
మొన్నరాతిరి చందమామలో నిన్నే చూసుకున్నానే
నిన్న రాతిరి నిద్దరలోన నీకే తాళి కట్టానే
తందాన తానా అంటు తైతక్కలాడుకొంటూ
చక చక్క చక్క చక్క వుందామే ! ॥టిక్కు॥



పాట 6

రచన : మల్లెమాల

పాడినవారు : బాలసుబ్రహ్మణ్యం, జానకి

లక్ష్మి : ఏమని వేడాలి–శరణం ఎవరిని కోరాలి
దీపముండీ చీకటైతే – దేవుడే
కన్నెర్రజేస్తే ॥ ॥ఏమని॥

మూగవోయిన వీణ మళ్లీ రాగ మొలికేనా
మోడుబారిన మాను తిరిగి చివురు తొడిగేనా
ఏడుకొండల స్వామి కరుణించి నీవే
దారి చూపాలి ॥ ॥ఏమని॥

శ్రీశైల శిఖరాన చెలువొందు భ్రమరాంబ
చింతలను బాపేటి శ్రీ గౌరి జగదాంబ
మాపైన నెనరుంచి మల్లికార్జునునితో
మా మొర వినిపింపుమా ॥ ॥ఏమని॥

యోగి : అదే అదే భద్రాచలం—— ఆర్తుల పాలిటి దివ్య వరం
ఆ పుణ్యస్థలి నడుగు మోపితే
అడుగక దొరుకును ఆత్మానందం

లక్ష్మి : పాహి పాహి మాంపాహి పరాత్పర పావన గుణధామా
నీ పాద కమలములె మాకు శరణ్యము భద్రాచల రామా
పాల ముంచినా నీట ముంచినా భారము నీదే రామా ॥

రామయ్య గుండె } లేక లేక నీదర్శన భాగ్యము నేటికి కల్గిందీ
"రామయ తండ్రీ" అని నోరారగ పిలవాలని వుంది
కాని – పిలువలేక నా గుండె గొంతుతో కొట్టుక చస్తోంది
పుడమిలోన నావంటి దురాత్ముడు పుట్టబోడు రామ
నీల మేఘశ్యామా ॥ శ్రీరామ పరంధామా ॥
నన్నేలుకొమ్ము రామా ॥ భద్రాచల రామా
రామా ॥ రామా ॥ రామా ॥

పాట 7

రచన: మల్లెమాల

పాడినవారు

బాలసుబ్రహ్మణ్యం, సుశీల



రామయ్య : వెన్నెలరోజు - ఇది వెన్నెలరోజు
అమావాస్య నాడు వచ్చే పున్నమిరోజు
పెదలంత పిల్లలుగా మారేరోజు
పల్లేదో పట్టణమేదో తెలియని రోజు
దీపావళి రోజు !

కమల : వెన్నెలరోజు - ఇది వెన్నెలరోజు
అమావాస్య నాడు వచ్చే పున్నమిరోజు
ఇది వెన్నెలరోజు - పున్నమిరోజు !
చంటిపాప నవ్వులకు పువ్వులు ఏరిసే రోజు
మింటనున్న తారకలు యింటింటా వెలిగే
దీపావళి రోజు ॥వెన్నెల॥

రామయ్య : జీవితం క్షణికమని చిచ్చుబుడ్డి చెబుతుంది
గువ్వల్లె బ్రతకాలని తారాజువ్వ చెబుతుంది

కమల : నిప్పుతోటి చెలగాటం ముప్పుతెచ్చి పెడుతుందని
తానిందుకు సాక్ష్యమని టపాకాయ చెబుతుంది !

రామయ్య : వెన్నెలరోజు - ఇది వెన్నెలరోజు
కమల : అమావాస్య నాడు వచ్చే పున్నమిరోజు
రామయ్య : దీపావళి రోజు !
కమల : దీపావళి రోజు !



పాట 8

రచన : మల్లెమాల

పాడినవారు : సుశీల, జానకి బృందం

రాంబాబు : అమ్మానాన్నకు పెళ్ళి - ఎన్నోయేళ్ళకు మళ్ళీ
పిల్లలు : పీపీ పీపీ పిపిపీ - పిపిపీ పిపిపీ పీపీ !
బాబు : అమ్మానాన్నకు పెళ్ళి - ఎన్నో ఏళ్ళకు మళ్ళీ
రాంబాబు : తూతూ బాగా వూదాలి
బాబు : డోలు సన్నాయి మోగాలి - "అమ్మా"

రాంబాబు : ఆ పెళ్ళికి నేనులేను
బాబు : ఈ పెళ్ళికి నేనున్నాను
ఇద్దరు : చిన్నపిల్లలే పెళ్ళిపెద్దలై చేతులు కలిపిన
పెళ్ళే పెళ్ళి "అమ్మా"

రాంబాబు : ఎందుకమ్మా సిగ్గు
బాబు : నాన్నా కొంచెం తగ్గు
ఒక పిల్ల : ఇవిగో ఇవిగో తలంబ్రాలు
బాబు : అమ్మకు అందులో సగపాలు
ఇద్దరు : అన్యోన్యత మీ యిద్దరిపాలు - ఆనందం, మా అందరిపాలు !
పిల్లలు : బాలల దీవెన బ్రహ్మదీవెనై వర్ధిల్లండీ కలకాలం
ఇద్దరు : అమ్మానాన్నకు పెళ్ళి - ఎన్నోయేళ్ళకు మళ్ళీ !



పాట 9

రచన : పాడినవారు :
మల్లెమాల సుశీల, జానకి

రాంబాబు : అమ్మ మంచిది- మనసు మంచిది
అంతకన్న అమ్మచేయి
మరీ మంచిది ! "అమ్మ"

బాబు : అమ్మవంటిది-అమ్మ ఒక్కటే
దేవుడైన, దేవతైన
అమ్మ పిమ్మటే ! "అమ్మ"

రాంబాబు : వెన్నకన్న మెత్తనిది అమ్మలాలన
వెన్నెలలా చల్లనిది అమ్మదీవెన
అమ్మ పిలుపు తీయన - అమ్మ తలపు తీయన
అమ్మ ఏమి చేసిన తీయతీయన ! "అమ్మ"



బాబు : అమ్మఒడి గుడికన్నా పదిలమైనది
అమ్మనుడి బడికన్నా విలువైనది
శాంతిదూత నెహ్రూజీ
జాతినేత బాపూజీ
అంతగొప్ప వాళ్ళైన
అమ్మకన్న బిడ్డలే !"అమ్మ"

రాంబాబు : అమ్మవుంటె లేనిదేమి లేనేలేదు

బాబు : అమ్మలేక ఏమున్నా వున్నదికాదు

రాంబాబు : అమ్మంటే భోగము

బాబు : అమ్మే ఒక యోగము

రాంబాబు : అమ్మంటే.... అమ్మంటే....

బాబు : అమ్మంటే నిత్యము

రాంబాబు : అమ్మంటే.... అమ్మంటే....

బాబు : అమ్మంటే సత్యము - అమ్మే సర్వస్వము !

పాత్రలు - పరిచయాలు

గి రి బా బు : పేరుకు నౌకరేగాని మా ఇంటి పెత్తనమంతా రామయ్యదే ! రామయ్యకు ఆ స్థానం ఆషామాషీగా రాలేదు. పదేళ్ళ వయసులో పనివాడుగా వచ్చాడు. ఐదేళ్ళ నన్ను ఆడిస్తూ పాడిస్తూ అమ్మకు పెద్దకొడుకయ్యాడు. అమ్మ చనిపోయాక నాకన్నీ తానే అయ్యాడు. అంతేకాదు .... పెరుగుతున్న వయసుతోపాటు మనసుకూడా పెరగాలని మాటిమాటికీ హెచ్చరిస్తూ నాకు మార్గ దర్శకుడయ్యాడు. ఆ మార్గమే నన్నూ మా కమలను కలిపింది.

క మ ల : నిజమే! కష్టాలే చుట్టాలుగా, అనాధశరణాలయమే యిల్లుగా పెరిగిన నేను "ది గ్రేట్ లాయర్" మా శ్రీవారికి శ్రీమతిని కాగలిగానంటే అంతా మా రామయ్య చలవే ! రామయ్య మంచి తనాన్ని మొదటిసారిగా నాకు చెప్పింది మనుషులు కాదు.... మల్లెలు !

నాకు బాగా జ్ఞాపకం. అది మా మలిరాత్రి. మావారి ఒళ్లో కూర్చొని మాటలు నేర్చిన ఆ కళ్ళలోకి మౌనంగా చూస్తూ తాంబూలం వారి నోటికందించాను. వారు పైకి అలావుంటారు గాని, అలాంటి సమయాల్లో మహాచిలిపి. ఉన్నట్టుండి చిన్న గమ్మత్తు చేశారు. ఆ అనుభూతినుండి తేరుకోక మునుపే తలుపు తోసుకొని సరాసరి లోపలికొచ్చాడు రామయ్య. నాకు సిగ్గు ముంచుకొచ్చింది. "సమయం సందర్భం లేకుండా యేమిటితను"? అనుకున్నాను నాలోనేను చిరాగ్గా! రామయ్య బిడియ పడుతూనే ఒకపొట్లం మా వారి చేతికిచ్చి తుర్రు మన్నాడు. నా చిరాకంతా క్షణంలో మాయమైంది. పొట్లం నిండా అరవిరిసిన మల్లెలు. ప్రతిపువ్వులో పువ్వులాంటి రామయ్యమనసే కన్పించింది. చెప్పాలంటే ఇలాంటివి ఎన్నో!

-: టెక్నీషియన్సు :-

కథ	:	పద్మనాభరావు
చిత్రానువాదం మాటలు పాటలు	:	మల్లెమాల
సంగీతం	:	సత్యం
నేపధ్యం	:	యస్. పి. బాల సుబ్రహ్మణ్యం సుశీల, జానకి.
కళ	:	రాజేంద్ర కుమార్
కూర్పు	:	కె. ఎ. మార్తాండ్
మేకప్	:	రమేష్ - జయకృష్ణ - కృష్ణ రాజగోపాల్, టి.యస్. నారాయణ
దుస్తులు	:	గోపాలకృష్ణ
నృత్యములు	:	చిన్ని - సంపత్ - సీను.
స్టిల్స్	:	భూషణ్
ప్రెస్ పబ్లిసిటీ	:	విజయా పబ్లిసిటీస్
పబ్లిసిటి డిజైన్స్	:	కళామందిర్
ప్రెస్ రిలేషన్స్	:	శ్రీ కృష్ణ
స్టూడియో	:	ప్రసాద్,
ప్రొసెసింగ్	:	జెమిని కలర్ లాబ్
ప్రొడక్షన్ కంట్రోలర్	:	జి. కృష్ణమూర్తి.
నిర్మాణ నిర్వహణ	:	టి. రమణారెడ్డి
సహకార దర్శకుడు	:	బి. హెచ్. విజయరావు బి. ఎ.
ఛాయాగ్రహణ దర్శకుడు	:	కె.యస్ ప్రసాద్ D.F.T. W.I.C.A.

శ్రీ గాయత్రీ ప్రెస్, విజయవాడ-11



కౌముదీ పిక్చర్స్

రామయ్య తండ్రి

ఈస్ట్‌మన్ కలర్

నిర్మాత: యం.యస్.రెడ్డి దర్శకత్వం: బి.వి.ప్రసాద్ సంగీతం: సత్యం

విజయ పిక్చర్స్